
...ు మొదటివారంలో ఓ రోజు. ఉదయం ...గంటల సమయం.

'...ింథియా జంక్షన్' మహా రద్దీగా ఉం దా ...సమయంలో. ఆకాశంలో ఎండ కూడా బిజీ బిజీగ ...నే తన ప్రతాపాన్ని జనం మీద చూపిస్తోంది. ఫెళ్ళున మండిపోతున్న ఆ ఎండలో మరీ మండి పోతూ ఆ జంక్షన్‌లో నించుని 'బీటు' కాస్తున్నాడు కాన్ స్టేబిలు కనక సుందరం. అతని తలమీద నున్న ఎఱ్ఱ చారల టోపీ క్రింద అప్పుడప్పుడు పెడుతున్న మంటకు టోపీని పైకి తీ ...ి అరచే త్తో పాముకుంటూ మరల నెత్తిమీద పెట్టుకుంటున్నా డు. గంజి పెట్టిన ఖాకీ దుస్తులు శరీరం మీద చిరబుర లాడుతూ అసలే ఎండలో మండిపోతు న్న కనక సుందరానికి మరీ చికాకును కలిగిస్తున్న యి.

కనకసుందరం మనస్సంతా బెంగగా, బెదురు గా, చిరాగ్గా ఉంది. రద్దీ జంక్షన్ కావడంవల్ల చేతులకీ, కాళ్ళకీ, అప్పుడప్పుడు జేబులోంచి బరు వుగా బయటకు ఫ్రేళ్ళాడుతున్న 'విజిల్'కీ విశ్రా ంతి లేకుండా తన డ్యూటీని చేసుకు పోతున్నా డు ప్రయత్నంగా.

ఉండుండి ఒక్కోసారి మనస్సులో అదేదో భయం పుడుతోంది కనక సుందరానికి. అయినా తమాయించుకుంటూ అటూ, ఇటూ వస్తూ, పోతు న్న మనుషుల్నీ, వాహనాలనీ గమనిస్తున్నాడు. యాథాలాపంగా దేని కదే జరిగి పోతున్నా అతని



# తోడు దొంగలు

యం. ఉమామహేశ్వర రావు

...దేని కోసమో ఆత్రంగా చూస్తున్నాయి. ...మనస్సు మరెందుకో ఎదురు చూస్తోంది. ...డ్యుటీన్నించీ ఒక్క కేసూ బుక్ చేయలేక పోయి...ందుకు ముందుగా తన వెధవ జన్మను కసిగా తిట్టుకున్నాడు. ఆనక తను చేస్తున్న దరిద్రపు డ్యూటీని తిట్టుకున్నాడు. ఆ తరువాత ఇంటి దగ్గర తనను చీటికీ మాటికీ సాధించే పెళ్ళాన్నీ, ఎంత తెచ్చినా అవురావురు మంటూ లాగించే సే పిల్లల్నీ, మందుల్నీ మాకుల్నీ అప్పడాల్లా నమిలే సి జబ్బును మాత్రం వదల్లేని తల్లినీ, తండ్రినీ తిట్టుకున్నాడు.

ఇక తిట్టుకోడానికి మిగిలిపోయిన తన పై అధికారి యస్సై రంగారావునీ, అటువంటి వాడిని తాను పనిచేస్తున్న పోలీస్ స్టేషన్‌కు అధికారిగా వేసిన ఇంకా పై అధికార్లనీ మనసారా తిట్టుకుందామనేసరికి ఎదురుగా రాంగ్ సైడులో, నెత్తి మీద హెల్మెట్ పెట్టుకోకుండా వస్తున్న ఓ స్కూటర్ వాలాను చూసేసరికి కళ్ళు మెరిసేయి. స్కూటర్ వాలా టిప్ టాప్‌గా ఉన్నాడు. రిమ్‌లెస్ గాగుల్సు పెట్టుకున్నాడు. వాచీని కుడిచేతికే పెట్టుకున్నాడు. కాని, అతను పెట్టుకోవడం మర్చిపోయిన హెల్మెట్ అతని నెత్తి మీద లేకపోయేసరికి కనకసుందరం మనస్సు మెరుపుల్లో ఆకాశంలో తళుక్కుమంది. చేతుల్ని ఊపుతూ, విజిల్‌ని ఊదుతూ ఎదురెళ్ళి ఆపేశాడు. స్కూటర్ వాలా కళ్ళు చికిలించి చూసేడు ఏం? అన్నట్లుగా.

“ఏం బాబూ!! రాంగ్ సైడులో యమ స్పీడులో పోతూండటమే గాకుండా, నెత్తి మీద ఫలనా రూలు ప్రకారంగా ఉండాల్సిన హెల్మెట్ పెట్టుకోకుండానే వెళ్ళిపోతున్నావు? నిన్నిప్పుడే అరెస్టుచేసి, కేసు బుక్ చేస్తున్నాను. స్కూటరాపిటగు ముందు!.” అధికారాన్ని చలాయిస్తూ స్కూటర్ హేండిలు పట్టుకున్నాడు.

స్కూటర్‌వాలా నిర్లక్ష్యంగా కనకసుందరంకేసి చూసేడు. ఆనక కాస్త 'జాలి' పడ్డాడు.

“నేను చాలా ఇంపార్టెంట్ వ్యక్తి ఇంటికి, అంతకంటే ఇంపార్టెంట్ పని మీద పోతున్నాను. కాబట్టి నన్ను వదిలేసి నీ పని చూసుకో!!” నిర్లక్ష్యంగా అన్నాడు స్కూటర్ వాలా!

అంతే!. అసలే పైన మంట. శరీరం మీద మంట. మనస్సులో మంట. ఇవన్నీ కలిసి భగ్గున మండించేయి కనకసుందరాన్ని.

“నువ్వెవరింటికెళ్ళినా, ఏం పని మీద వెళ్ళినా నువ్వు తప్పే చేసేవు, నాయనా!! రూల్సుంటాయి గదా!! అవి పాటించలేదు, తండ్రీ! నువ్వెల్తున్న ఆ ఇంపార్టెంట్ వ్యక్తి నిన్ను రోడ్డు మీద రాంగ్ సైడులోనే రమ్మన్నాడా? హెల్మెట్ లేకుండానే రమ్మన్నాడా!! యమ స్పీడుతో ఈ రోడ్డు నీ యబ్బ గాడి సొమ్మనే రమ్మన్నాడా!!! అదేం కుదరదు. ముందు మర్యాదగా స్కూటర్ దిగి నీ పేరూ, ఊరూ చెప్పు!! ఆనక నీ జేబులో ఎంతుంది చెప్పు!” 'అశ్వత్థామ హతః కుంజరః' లాగా ఆఖరు మాట గట్టిగా గాక మెల్లగానే వినిపించేలా అన్నాడు.

స్కూటర్‌వాలా కాస్సేపు తటాపటాయించేడు. “నా జేబులో డబ్బులేదు.” గీరగా వచ్చింది సమాధానం అతని నోటమ్మట. “కేసు బుక్ చేసి నిన్నూ, నీ స్కూటర్‌నూ తీసుకెళ్ళి స్టేషన్లో పెట్టేసేనంటే ఇక నీ పని గోవిందా. గోవింద!! పైగా, నువ్వెరితో చెప్పుకోవాలన్నా ఆళ్ళెవరూ లేరక్కడ! అంచేత...” ఆగిపోయాడు కనకసుందరం.

“అసలు నేనూ...” ఏదో చెప్పబోయాడు స్కూటర్‌వాలా!

“నాయనా!! నువ్వెవరివైతే నాకెందుకు! ఈ టయింలో ఆ దేవుడే దిగొచ్చి రాంగ్ సైడులో ఎల్తే కేసు రాసెయ్యమని మా డిపార్ట్‌మెంటు ఆర్డరు. నెత్తి మీద హెల్మెట్ లేకుండా స్కూటరెక్కితే వెంటనే లైసెన్సు తీసేసుకొమ్మని 'ఫలానా'వారి ఫర్మానా!!. మరంచేత ఇప్పుడా సంగతులేవీ నాదగ్గర రికార్డెయ్యకు. నేను చెప్పింది చెయ్యి—ఈ చెయ్యి తడిపెయ్యి!!”

వ్యంగ్యంగా అంటూ చేయి సాచేడు కనకసుందరం. ఏమనుకున్నాడో ఏవిటో చాచిన కనకసుందరం చేతిలో ఓ పది రూపాయలు పెట్టి “ఎడ్జస్టు చేసుకోవయ్యా!!” అన్నాడు స్కూటర్ వాలా!

ఆ నోటును పురుగును చూసినట్లు చూసేడు కనకసుందరం. “నేనేం ముష్టి అడుక్కోవడం లేదు. సామీ!! కేసు రాసేస్తే రెండొందలకు మునిగి పోతావు. ఇవాళ స్టేషన్లో మావాళ్ళెక్కువ లేరు. లేకపోతే రెండొందలేం ఖర్మ—నువ్వు చేసిన మూడు తప్పులకీ మూడొందలు ముట్టచెప్పెయ్య వలసొస్తుంది. ఆనక నీ ఇష్టం!!” అన్నాడు చిరాగ్గా.


పైన ఎండ మరీ ఫెళ్ళు మంటోంది.

స్కూటర్ వాలా జేబులోంచి మరో పది తీసి కనకసుందరానికివ్వబోయాడు. ఒళ్ళు మండింది కనక సుందరానికి.

“సరే, నీ ఇష్టం. నేనేం చేయలేను మరి!!”

జేబులోంచి పెన్నూ, పుస్తకం తీసేడు. అక్కడికీ ఆ కుర్రాడు ఓ దారికొచ్చి ఓ యాభై రూపాయలన్నా ముట్టజెప్పక పోడన్న ఆశతో చూసేడు. ఊహూ!! అదేం కన్పించలేదతనిలో. నిట్టూర్చేడు

కేశవర్ధిని...
పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం



పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె

అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్దిచుక్కల కేశవర్ధినిని ఒక చెంబాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగలాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

అరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




OBM 8473 TEL

కేశవర్ధిని
తలనూనె
కేశవర్ధిని ప్రోడక్ట్స్ (మద్రాసు)
మద్రాసు-600 092

కనకసుందరం. అటూ, ఇటూ చూసి అటుగా వెళ్తున్న తోటి కాన్‌స్టేబిలును పిల్చి అందాకా బీటు చూస్తుండమని చెప్పి, స్కూటర్‌వాలాతో సహా పోలీసు స్టేషన్‌కు నడిచేడు కనక సుందరం.

చేతిలో ఉన్న సంచీలో పళ్ళూ, పూలూ పెట్టుకుని, వాటిని జాగ్రత్తగా చూసుకుంటూ కొత్తగా, అందంగా కనిపిస్తున్న ఆ ఇంటిముందు కొచ్చి ఆగేడు కాన్‌స్టేబిలు కనక సుందరం.

లోపల ఓ గదిలో ఇన్‌స్పెక్టరు రంగారావు మహాబుద్ధిగా వ్రతం చేసుకుంటున్నాడు సతీసుత సమేతంగా.

వినయంగా అక్కడే కాస్సేపు నించుని, తాను తెచ్చిన పళ్ళూ, పూలూ అక్కడుంచేసి బయట వరండాలో కొచ్చి నించున్నాడు. ఓ అరగంట పోటీక రంగారావు బయట కొచ్చేడు.

కనకసుందరాన్ని కోపంగా ఓసారి చూసేడు. అర్థం, పర్థం లేని ఆ కోపం ఎందుకో అర్థం కాలేదు కనకసుందరానికి. అదిరిపోయాడే నిముషంపాటు. అతి త్వరలోనే తనకు రాబోయే ప్రమోషను చెయ్యిదాటి పోతుందేమోనన్న భయం కలిగింది. వినయంగా నవ్వేడు... వంగి నమస్కరించేడు. మెలికలు తిరిగిపోతూ కదిలేడు. ఈ లక్షణాలన్నీ యస్సైకి తెలిసినవే. అందుచేత ఏమీ మాట్లాడలేదతనితో. అతని ముఖం కోపంగా, 'కన్యాశుల్కం' నాటకంలోని అగ్నిహోత్రావధానులు ముఖం లాగా కణకణ మంటూ ఉంది.

ఆ సమయంలో చిరునవ్వుతో కనిపించాల్సిన యస్సై ముఖం అలా కనిపిస్తుంటే ఒళ్ళు వణక్కుండా...కాళ్ళు తడబడకుండా ఎలా ఉంటుంది? అయినా సర్దుకున్నాడు కనక సుందరం. తనీ రోజు స్టేషన్లో ఉంచిన కేసుతో యస్సై బాబుకు ఎంత లేదన్నా రెండొందలు ముడుతుంది. తను డైరెక్టుగా గాకుండా ఇండైరెక్టుగా అతని కోసమే ఈ పని చేసేడు గదా!! ఈ సాయంతో తనకు ప్రమోషను తప్పక రావాలి మరి!! అది గనుక రంగారావుకు చెప్తే అతని కోపం తగ్గొచ్చు. చిర్రుబుర్రు లాడే అతని ముఖం కళకళలాడవచ్చు. తను వణకవలసిన అవసరమూ లేకపోవచ్చు. సాధారణంగా ఏ పోలీసు స్టేషన్లోనయినా కాన్‌స్టేబుళ్ళు చేసే ఈ రకమైన పరోక్ష సహాయలే యస్సై బాబులకు వాళ్ళపట్ల అభిమానం కలిగించేవిగా ఉంటాయి. అదీ అతని థియరీ... సర్వీసులో నేర్చుకున్న పాఠం.


అందుకే ఆ విషయం చెప్పాలనే కాస్త ధైర్యం తెచ్చుకున్నాడు. మెల్ల మెల్లగా యస్సై రంగారావును సమీపించేడు.

× × × × × ×

జీపులో యస్సై రంగారావుతో పాటుగా కనక సుందరం కూడా తిన్నగా వచ్చి పోలీసు స్టేషను ముందాగేడు.

డ్యూటీలో ఉన్న కాన్‌స్టేబుల్సూ, స్టేషన్ రైటరూ, హెడ్ కాన్‌స్టేబులు ఏడు కొండలూ అందరూ వినయంగా లేచి యస్సైకి పోలీసు శాల్యూట్ చేసేరు. తనూ శాల్యూట్ చేసి తన సీట్లో కూర్చున్నాడు రంగారావు.

కనకసుందరం ఆత్రంగా ఇందాకలా తను కేసు రాసి స్టేషన్లో ఉంచిన టిప్‌టాప్ స్కూటర్ వాలా కోసం వెతకసాగేడు. స్టేషను బయట స్కూటర్ గాని, స్టేషన్లో స్కూటర్‌వాలాగాని కన్పించక పోవడంతో మతి పోయింది. గబగబా కంగారుగా స్టేషన్లో అన్ని మూలలూ వెతికేసేడు




కాని అతను కన్పించలేదు.

తిన్నగా స్టేషన్ రైటరు దగ్గరకు పోయి స్కూటర్‌వాలా కోసం అడిగేడు చిన్నగా. అతను మౌనంగా చూపుడువేలుతో హెడ్‌కాన్‌స్టేబిలు ఏడుకొండల్ని చూపించేడు. గురితప్పిన వేటగాడిలా డీలా పడిపోయాడు కనక సుందరం.

యస్సై రంగారావుకి ఆలస్యం చికాకు తెప్పించింది. "స్టేషన్లో మీకోసం కేసుందీ... ఎంత లేదన్నా మూడొందలు దులుపుకోవచ్చు"నన్న కనక సుందరం మాటలు విని వెంటనే డ్రెస్సు చేసుకుని వచ్చేసేడు. కాని, ఇక్కడి వాతావరణం అతి మామూలుగానే ఉంది. ఆలస్యాన్ని భరించలేకపోయాడు రంగారావు. కనకసుందరం కేసి చూసేడు. మేకపిల్లను మింగబోతున్న పులిలా ఉందా వాలకం.

చిన్న కంపరం పుట్టింది కనకసుందరంలో. మారు మాట్లాడకుండా హెడ్ కాన్‌స్టేబిలు ఏడుకొండల్ని చూపించేడు.

ఏడుకొండలు వినయంగా యస్సై రంగారావు దగ్గరకొచ్చి నించున్నాడు. ఆనక గొంతు విప్పి అన్నాడు:

"ఇందాకలా మన కనకసుందరం కేసు పెట్టిన స్కూటర్‌వాలాను వెంటనే పంపించేసేం, సార్!!"

అతి వినయంగా వచ్చిందా మాట. కనకసుందరం అవాక్కయి పోయాడు. రంగారావు కుర్చీలో వాలిపోయాడు. ఓ క్షణం తరువాత కనకసుందరం కేసి తీక్షంగా చూసేడు యస్సై. "అబద్ధం చెప్పి నమ్మిస్తావా, సుందరం!!" కోపంగా అన్నాడు.

"సార్!! నేను అబద్ధం చెప్పలేదు, సార్!! ప్రమాణం చేసి చెప్తున్నాను. అతన్ని స్టేషన్లోనే ఉంచి మీవద్ద కొచ్చేను, సార్!!" నెమ్మదిగా అన్నాడు కనక సుందరం తడబాటుతో.

"అయితే మీరంతా కలిసే ఆడేరన్న మాట ఈ నాటకం. ఈ స్టేషనుకు అధికారి ఎవరు? నేనా? మీరా!! నేను చూడకుండానే, కేసు విచారించకుండానే పంపేరన్న మాట!!"

బిగ్గరగా అరిచేడు రంగారావు. అతనిలో అనుమానం రగిలింది. ఆ స్కూటర్ వాలా దగ్గర వీళ్ళే కొంత సొమ్ము కొట్టేసి పంపించేసి ఉంటారనుకున్నాడు.

"అదేం గాదు, సార్!! అతన్ని మీరొచ్చేవరకూ స్టేషన్లోనే ఉంచితే మాకు మాత్రమే గాదు, మీకు మరీ ప్రమాదం. అందుకనీ..."

నమ్మలేదు యస్సై.

"అవును, సార్!! మన కనకసుందరం కేసు బుక్ చేసి తీసుకొచ్చింది మరెవర్నో గాద్సార్!! మన డీయస్పీ గారి అల్లుణ్ణే!!, ఆఁ!" అని ముగించాడో లేదో ప్రాస్పడిపోయాడు యస్సై. ఆశ్చర్యంగా చూసేడు హెడ్ కాన్‌స్టేబిలు ఏడుకొండలు వంక.

"అవును, సార్!! అసలతను ఎంత చెబుతున్నా వినిపించుకోకుండానే మన కనకసుందరం అతన్ని తిన్నగా లాక్కొచ్చి బలవంతంగా స్టేషన్లో ఒప్పగించేడట. నేను వచ్చి ఆరా తీసేక నిజం తెలిసింది. అతన్నిక్కడ ఉంచడం ప్రమాదమని, వెంటనే ఎలాగోలా అతనికి సర్ది చెప్పి పంపేసాను, సార్!! డీయస్పీ గారితో చెప్పి మన వ్యవహారం తేలుస్తానని ఆ కుర్రాడు ఎగురుతుంటే, నేనే కాస్త మంచి మాటలు చెప్పి, ఏదో అనుకకుండా జరిగిందని అతని కోపం శాంతింపచేసి బయటకు పంపేసరికి తలప్రాణం తోకకు వచ్చింది!!"

చెప్పి ముగించాడు ఏడుకొండలు.

యస్సై ముఖం తెల్లగా పాలిపోయింది. ఒక్క క్షణం ఇక అక్కడ కూర్చో బుద్ధి కాలేదు. కొంప మీదకే తెచ్చిన కనకసుందరంవంక తీక్షంగా చూసేడో మారు. గుటకలు మింగుతున్నాడు కనక సుందరం. "నీ సంగతి చూస్తాను" అంటూ కుర్చీలోంచి లేచి చరచరా బయటకు నడిచేడు యస్సై రంగారావు.

అతను పోలీసు స్టేషన్ వదిలి వెళ్ళేవరకూ చూసి ముసిముసిగా నవ్వుకుంటూ నెమ్మదిగా గొణిగేడు హెడ్ కాన్‌స్టేబిలు ఏడుకొండలు.

"కొత్త ఇంట్లో దిగుతున్నావన్జెప్పి, ఫేంటు లెగ్గొట్టుకుని వచ్చి, ఉదయాన్నే అప్పనంగా నీకు చదివించిన సొమ్ము నూర్రూపాయలూ తిరిగి మాకే వడిత్తాడనుకున్నావు, యస్సై బాబూ!!! ఆ స్కూటరోడే ఇచ్చేడు మరి!! సమయానికి మన కనకసుందరం కేసు బక్‌చేసి మాకింత సాయం చేసి పెట్టేడు.

ఆడు డీయస్పీ అల్లుడూ గాదు, ఏటీ గాదు. మన డిపార్టుమెంటుకే అల్లుడు. ఎక్కడైనా, ఎప్పుడైనా మామల దగ్గర అల్లుళ్ళు దబాయించి డబ్బులు రాబడ్తారు గాని, మరి మనవోఁ!!, అల్లుళ్ళ దగ్గరే లాగేత్తాం మరి!!"

అతని మాటలకు స్టేషన్లో ఉన్న మిగతావాళ్ళంతా కిసుక్కున నవ్వేసేరు. ★